

— వి. వి. బి. రామారావు

ఉత్తరాల మీద అడ్రెసులు చూస్తున్న డాక్టర్ కరుణ ఓ కవరు బొత్తి లోంచి వేరుచేసి, వెంటనే చింపి చదువు కుని, వెంటనే ఆస్పత్రికి ఫోన్ చేశాడు.

"హలో, కరుణాకరరావ్ హియర్ ... గెట్ మి ది సర్జికల్ వార్డ్, ప్లీజ్! ఆస్క్ ది స్టాఫ్ టు కాల్ మీ ... థాంక్యూ."

ఉత్తరం మళ్ళీ చదువుకున్నాడు.

విశ్వనాథరావు తన బాల్యమిత్రుడు. ఇద్దరూ కలిసి చదువుకున్నారు. హాస్టల్ మేట్స్. విస్సు ఇంట్రడికి తామింకా హౌస్ సర్జన్స్‌గా ఉండే రోజుల్లోనే మొదటి సారి ఏంజైనా స్ట్రోక్ రావడం మూలాన కొడుకు ఎంత వేగం చేతికంది ప్రాక్టీసు అందుకుంటాడా అన్న ఆత్రత రావడం, విశ్వనాథరావు రిజిస్ట్రేషన్ వచ్చిన మూడు నెలల్లోనే ఆయన స్వర్గస్థు డవడం—వీటి వల్ల ఇంటివద్దనే ఉండి తండ్రి లోటును భర్తీ చేశాడు విశ్వనాథరావు.

అవకాశం వచ్చినప్పుడల్లా వస్తూనే ఉంటాడు విశాఖపట్నం. కాని, అవకాశాలు రావడమే అరుదు. విస్సుకి ఊపిరి పీల్చుకోవ డానికి వీలు చిక్కనంత పని చేతినిండా ఉంటుంది మున్నూట అరవై అయిదు రోజులూ. చుట్టుపక్కల పాతిక ముప్ఫై గ్రామాలలోనూ మంచి హస్తవాసి ఉందని పేరుపడ్డ డాక్టరేమో, రాత్రీ పగలూ తీరిక ఉండదు.

కరుణ ఎమ్. ఎస్. లో బంగారు పతకం పొందాడు. సర్జరీ శాఖలో అసి స్టెంటుగా ప్రభుత్వ ఉద్యోగంలోనే స్థిర పడి పోయాడు. తనకూ తీరిక చిక్కడం కష్టమే. ఆస్పత్రి వేళల్లో. ఆస్పత్రి మిగిలిన వేళల్లో ప్రైవేట్ క్లినిక్. ఇవికాక అమెరికన్ ఆస్పత్రిలో స్పెషల్‌గా తననే పిలిపించి చేయించుకునే ఆపరేషన్లు.

విస్సూ, కరుణా—వీరి స్నేహం అరమరి కలు లేనిది. విస్సుకి ఎప్పుడైనా అవసర మైతే ట్రంక్ కాల్ చేసి కరుణను సలహా అడగడం, రోగిని అవసరమైతే విశాఖ పంపిస్తూ ఉండడం పరిపాటి. నెలకు రెండు మూడు కేసులైనా రిఫర్ చేస్తుంటాడు విస్సు.

చదువుకునే రోజుల నుండీ విస్సుకి ఓ అలవాటుంది. నీలి కవర్లూ, నీలి రంగు లెటర్ హెడ్సూ ఉపయోగించే వాడు పెర్సనల్ కరస్పాండెన్స్ అంతటికీ. బొత్తెడు ఉత్తరాలలోంచి విస్సు వ్రాసిన ఉత్తరాన్ని ఇట్టే తీయగల కరుణ రోజూ పోస్టు రాగానే నీలికవర్‌కోసం చూస్తూ ఉండటం పరిపాటి.

టెలిఫోన్ మోగింది.

"కరుణాకరరావ్ స్పీకింగ్ ... థర్స్‌డే? ఐయాం సారీ ... ఫిక్స్ ఇట్ ఆన్ సమ్ అదర్ డే ... నో నో ... అవుట్ ఆఫ్ ది క్వెశ్చన్ ... సారీ!" అంతా వీడి ఇష్టమే నేమో, తను అడిగినంత ఫీజు ఇచ్చినంత మాత్రాన అర్జెంటు అయినా, కాక పోయినా ఆపరేషన్ చేసెయ్యాలట! నాన్సెన్స్! డాక్టర్లకీ సరదా లుంటాయనీ, కాసేపు తీరికగా కూర్చుని కబుర్లు చెప్పు కోవాలని ఉంటుందనీ ధనవంతు లెందు కనుకోరు? ఇంతకీ ఆ హెర్నియా ఆ రోజే చెయ్యకపోతేనేం? మరో రోజు చెయ్యవచ్చుగా!

బరువుగా నిట్టూర్చాడు కరుణ.

స్ప్రింగ్ డోర్ తెరుచుకుని కంపౌండరు వెంకటరమణ వచ్చాడు.

"చీట్లు ఇవ్వడం అయిపోయింది, సార్! పదిహేడు ఇచ్చాను."

టేబిల్‌మీద నోట్లు పెడుతూ అడిగాడు: "మొదటి నంబరు పిలవనా?"

"వెయిట్, ఒక్క అయిదు నిమిషాలు."

బల్లమీద ఫోన్ మోగింది. ముందుకు వంగి అందుకున్నాడు.

"ఎస్, స్పీకింగ్ ... లుక్ అప్ మై షెడ్యూల్ ఫర్ థర్స్‌డే ... ఐ నో ... ఇట్ ఈజ్ మై థియేటర్ డే... వాట్, ఫోర్! ... నాకు ఆ రోజు చాలా పనుంది. అందుకనే ముందే చెబుతున్నాను ... అర్జెంటు. అందులో ఉంటే రంగనాథన్‌ని చేసెయ్యమనండి. ఈజ్ హి దేర్? ప్లీజ్ కాల్ హిమ్ ... హలో, రంగనాథన్! ఐ వోంట్ కమ్ ఆన్ థర్స్ డే ... డూ ది అర్జెంట్ వన్స్ యువర్‌సెల్ఫ్. ప్రైవేట్ ... థాంక్యూ!"

ఫోన్ టింగ్ మనగానే వెంకటరమణ మళ్ళీ వచ్చాడు.

"సార్!"

"గెటవుట్ ఐ సే ... అలా హడావుడి పడితే, ఆ డబ్బు ఎవరిది వాళ్ళ కిచ్చి

పొమ్మను. నేను ఎదురుచూస్తున్నానని నాకు ఫోను చెయ్యమంటి."

ఫోన్ ఓం డయల్ చేశాడు.

"హలో సూర్యనారాయణగారున్నారా? కరుణాకరరావు అని చెప్పండి. ఐ విల్ వెయిట్. థాంక్స్."

స్నానం కూడా మెథాడికల్‌గా చేస్తున్న ఓ మహా గ్రేట్ మాన్. చదువుకునే రోజుల్లో జి. ఎమ్. ని గురించి తలుచుకుంటూ ఉండేవారు—నిక్కచ్చిగా నోట్లో ఉష్ణమాపకం పెట్టి రెండు నిముషాలు ఉంటే కాని మింగడని. స్నానాల గదిలో ఎన్ని నిముషాలుంటాడో, ఎక్స్‌ట్రా ఓ నిముషం ఉండటానికి కూడా నియమం పెట్టుకున్నాడేమో, ఛాందసుడు!

జి. ఎమ్. గొంతు లైనుమీద నుంచి వస్తుందని నిరీక్షిస్తుండగా, చటుక్కున తట్టింది. జి. ఎమ్. ను గురించి తను అనుకుంటున్నట్టే, తన గురించి ఇటు వెంకటరమణా, అటు పేషెంట్లూ అనుకుంటున్నారేమో! ?

వెంకటరమణ ఆత్రంగా స్వింగ్ డోర్స్ మీదనుంచి చూస్తున్నాడు.

"వెంకటరమణా! ఒకటవ నంబర్ పంప్!"

"ఎస్సార్ ... వెళ్ళండి ... వెళ్ళు, పిచ్చి!"

"నమస్కారం, డాక్టరుగారూ!" ఓ పెద్దాయన అమ్మాయిని తీసుకొచ్చాడు లోపలికి.

"నమస్కారం. కూర్చోండి. కూర్చో, అమ్మా ... చెప్పండి." ఏదో చెబుతున్నాడు వచ్చినాయన.

"ఎక్కడమ్మా నొప్పి? ఏదీ? ఇలా రా, ఇక్కడ? ఎన్నాళ్ళయింది జ్వరం ... డాక్టరుగారు పంపారా? ఏదీ ఉత్తరం?"

చెంపదెబ్బ తగిలినట్టు ఉలిక్కిపడ్డాడు కరుణ.

"ఛీ, ప్రొఫెషనల్ ఎథిక్స్ ఏమైపోతున్నాయి! టెలిఫోన్ చెవిలో పెట్టుకుని కన్సల్టేషన్ సాగిస్తున్నావన్న మాట ... ఎబ్సర్డ్. నీ డిగ్రీ కాన్సిల్ చెయ్యాలి న్యాయంగా."

బొంగురు గొంతు.

'డిగ్రీ కాన్సిల్' అన్న మాటలు వినే వరకూ ఫోన్ తన చెవి దగ్గరే ఉందని గుర్తు రాలేదు. "అయాం సారీ, ప్రొఫెసర్! మీరు స్నానం చేస్తున్నారంటే, వెయిట్ చేస్తున్నాను. ఈ లోగా ఈ కేసు ..."

"డయ్యాగ్నైజ్ ... ఏమిటి విశేషం?"

"మా ఫ్రెండు విస్సుగాడు ..."

"అవును, విశ్వనాథరావు. 1952 బాచి. మా క్లాస్‌మేట్ ... ఆ షార్పు కేస్ కొలైటిస్‌ని అపెండిసైటిస్ అన్నాడుగా.




జ్ఞాపకముంది. ఏమయింది?"

"మిమ్మల్ని ఓ సారి చూడాలని ఉందట. రేపు లక్ష్మీనారాయణ వస్తున్నానని రాశాడు. లక్ష్మీనారాయణ నా థియేటర్ డే... కాని, అన్నీ కాన్సిల్ చేసేను."

"బాగుంది. మరో తరం, మరో మనుషులు ... నా రోజుల్లో అయితే మా ఛీఫ్ స్ట్రాంగ్‌గా ఓ డోస్ ఇచ్చేసేవాడు. లక్ష్మీనారాయణ అన్నావు కదూ? యూ ఆర్ లకీ. వెల్‌కమ్, డోన్ట్ మిస్ దిస్ థర్స్‌డే."

ఫోన్‌లో గొంతు పూడిపోయింది. ఫోన్ పెట్టేసిన తరవాత కాని ఆ విషయం తట్టనేలేదు కరుణకి. ఈ పాతికేళ్ళలోనూ ఆయనలో ఏం మార్పు రాలేదు. తను ఫైనల్ ఇయర్‌లో ఉన్నప్పుడు ఎలా కరిచేసేవాడో ఇప్పుడూ అంతే!

"సారీ! మళ్ళీ చెప్పండి ... జ్వరం ఎన్ని రోజులనుండీ వస్తోందీ?" డాక్టర్ పంపిన ఉత్తరం అందుకుంటూ అడిగాడు.

* * *

"ఏం రోయ్, అంతా కులాసా? రత్నం ఎలా ఉంది?" హుషారుగా పలకరిస్తున్న కరుణ మిత్రుని ముఖం చూసి జవాబు కోసం ఎదురు చూడడం మానేశాడు. "ఏమిరా, ఏమయిందీ, అలా ఉన్నావ్!"

"మేడమీదకు పద. చెబుతా!"

"అమ్మాయ్! అంకుల్ వచ్చాడు. కాఫీ తీసుకురా! కార్లో వచ్చావా?"

"లేదురా — డ్రైవింగ్ మానేశా, ఆరునెల్లయింది."

ఇద్దరూ మేడమీదకు వెళ్ళారు.

మిత్రుల మధ్య అస్వాభావికమైన నిశ్శబ్దం ఏర్పడింది. కరుణ కూతురు నీరజ కాఫీ తీసుకొచ్చింది.

"గుడ్ మార్నింగ్, అంకుల్!"

"గుడ్ మార్నింగ్, నీరజా! ఎంత పెద్దదాని వయ్యావ్! ఏం చదువుతున్నావ్?"

విస్సు నీరజను చూసి కొంచెం మొహంమీద చిరునవ్వు పులుము కున్నాడు. కాఫీ కప్పు తీసుకుని నీరజ క్రిందకు వెళ్ళిపోయింది.

"చాలా రోజులకి వచ్చావ్. అసలు మనం తీరికగా కూర్చుని మాటాడుకుని ఎన్నాళ్ళయింది? రత్నాన్ని కూడా తీసుకురాకపోయావా?"

నిట్టూర్చాడు విశ్వనాథరావు.

"అబ్బాయ్! నా ఆరోగ్యం బాగుండడం లేదు. నీ దగ్గర కూడా దాచడం అవివేకం. ఇన్నాళ్ళూ ఎవరికీ తెలియకుండా దాచిపెడుతూ వచ్చాను. నా బి. పి. ఎంతుందో తెలుసా? బ్లడ్ షుగర్, డయాబెటిక్స్ అన్నీ ఉన్నాయి. నాకు చేతనయిన జాగ్రత్త అన్నీ తీసుకుంటూనే ఉన్నాను. పెద్దవాడి సి. ఏ. పూర్తి కావచ్చింది. చిన్నవాడు సెకండ్ ఇంటర్లోకి వచ్చాడు. కనీసం వాడు డాక్టరవడమేనా చూస్తానా అన్న అనుమానం. మన జి. ఎమ్. దగ్గరి కొచ్చి ఎగ్జామిన్ చేయించుకోవాలనిపించింది, ఎందుకో. వెంటనే నీకు ఉత్తరం రాశాను. నీ షెడ్యూలంతా వెనక్కి పెట్టుకుని ఉంటావ్. అన్నట్టు, జి. ఎమ్. కి చెప్పావా? ముందుగా చెప్పకుండా, పెట్టకుండా ఊడిపడితే విరుచుకుపడతా డేమో!"

"ఆయన్ని చూడ్డానికేం? చూద్దాం. వస్తున్నావని చెప్పాను నీ ఉత్తరం రాగానే. కానీ, మరో మాట ఆలోచించు. ఎమ్. డి. కార్డియాలజీ, కార్డిఫ్ నుండి మొన్ననే వచ్చాడు నా ఫ్రెండొకడు. అతని దగ్గరకు వెళ్ళితే పోలే? వెంటనే ఇసిజి, ఏంజియోగ్రామ్ స్వయంగా తీసి చూసేస్తాడు. పాథాలజిస్టు కొండిగా డున్నాడు. సెరాలజిస్టు మనవాడే. ఇన్వెస్టిగేషన్సన్నీ ఇట్టే అయిపోతాయి. తరవాత వెళ్ళచ్చుగా జి. ఎమ్. దగ్గరికి?"

"కాదురా! అవన్నీ నాకూ తెలుసు. కాని, జి. ఎమ్. దగ్గరి కెళ్ళాలని ఉంది ఓ సారి ..."

"ఏం, చీవాట్లు తినాలని ఉందా? మంచి స్టైలూ, పలుకుబడీ ఉన్న జి. పి. వి కదా! నేల విడిచి సాము చేసినట్టు ఆరోగ్యం ఎందుకు అశ్రద్ధ చేశావని విరుచుకుపడితే?" అదే అనుకుని మూడు రోజుల క్రిందట టెలిఫోన్‌లో తనకు తగిలిన చీవాట్లు గురించి చెప్పాడు కరుణ.

"నువ్వేమంటే అను. చీవాట్లు చీవాట్లేకాని, జి. ఎమ్. కి ఓ అద్భుతమైన స్టైల్ ఉంది. అంతకన్నా ముఖ్యం — నైతికంగా మనల్ని తర్కాయించే హక్కు నిజంగా అతని కుందేమో అనిపిస్తూ ఉంటుంది."

"ఒరేయ్, నువ్వూరికే హడలిపోతున్నావేమో? నా అనుమానం అదే. పోనీ, వెళదాం. ఆ రోజు నవ్వుకు చచ్చాం — రామనాథం గాడి జోకు జ్ఞాపకం ఉందా?"

"ఏమి టది?"

"'బాస్ గొప్ప ఛాందసుడురా, బాబూ. అందుకేరా ఒక్క అమ్మాయి కుక్కపిల్లలా గుంటుంది' అన్నాడు."

"ఏడిశావ్, వెధవాయ్ వీడూ వీడి మునిసిపొమెతలూను ... ఆ అమ్మాయి ఎక్కడుంది?"

"న్యూయార్కులో జి. ఎమ్. అల్లుడు ఆఫ్తాల్మాలజీ ఎక్స్‌పర్టట."

"లక్కీ మాన్."

"బయలుదేరుదామా? అన్నట్టు చెప్పడం మరిచిపోయాను. విస్సుగాడు అనేసరికి నిన్ను పోల్చేసుకున్నాడు. ఎలాగో తెలుసా? ఫైనల్లో షార్ట్‌కేస్ మడిల్ చేశావు, జ్ఞాపకం ఉందా? అపెండిసైటిస్ అన్నావ్. జి. ఎమ్. కు ఇంకా జ్ఞాపకం ఉంది."

"వెరీ లైక్ హిమ్. ఎప్పటికీ మరిచి పోడు. వెళ్ళినప్పుడల్లా దెప్పిపొడుస్తూ ఉంటాడు. కాని, హి హేజ్ ఎ హార్ట్ ఆఫ్ గోల్డ్. నో డౌట్ ఎబౌట్ ఇట్."

"అఫ్‌కోర్స్. ఆ రోజు నీ మీద ఇరిటేట్ అయిన ధోరణి చూస్తే అసలు నీ పరీక్ష ఫెయిల్ చెయ్యించేస్తా డనుకున్నాను. జ్ఞాపకం ఉందా ఎలా అరిచేశాడో? ... మెడికల్ వార్డులో ఇంటర్న్స్‌గా ఉంటున్నాం ఇద్దరం... శబ్దం చేసే జోళ్ళంటే ఆయనకు మహా చిరాకు. ఆ రోజు లేదర్ సోల్ షూస్ వేసుకొని

ఆలస్యంగా కూడా వచ్చాన్. బాస్ అప్పటికే రౌండ్స్‌లో ఉన్నాడు. పేషెంట్ల ఎదురుగానే గర్జించెయ్యలేదూ! ప్రిజుడిస్ అయి ప్రాక్టికల్ సున్నా పెట్టేస్తాడనుకున్నా."

"దాని మాటకేం? మనిషికి కోపం ఎంతుందో, ఆపేక్ష వచ్చినా అంతే. అతని కోపం తాటాకు మంట. అంతెందుకు? ఆ అవధానిగాడు లేడూ? ఆ రోజుల్లో నీ ఎనిమీ అవధాని—జ్ఞాపకం ఉందా? జనరల్ మెడిసిన్ క్లాస్‌లో గుర్రుపెడుతున్నాడు. ప్రొఫెసర్ క్లాసుకు రావడంలేదనీ, ట్యూటర్ అటెండెన్స్ తీసుకుంటాడనీ చెప్పా రెవరో. కక్కుర్తి వెధవ, రూమ్‌కి పోకూడదూ—వెనకాల బెంచీమీద తల పెట్టుకుని నిద్దరోయాడు.

"వరసగా మూడు రాత్రులనుండీ గానాబజానా, సినిమాలు. రోజుకి ఏభై సిగరెట్లు తగలేసేవాడు.

"అటెండెన్స్ వెయ్యడానికి ట్యూటర్ రాకముందే ప్రొఫెసర్ వచ్చి లెక్చర్ ప్రారంభించాడు. నువ్వు ఆ రోజు మామూలు ధోరణిలో నా చేత అటెండెన్స్ పలికించుకునే పద్ధతిలో వెళ్ళిపోయావ్. ట్యూటర్ కంట్లో కారం కొట్టడం ఎందుకని! అలా అలా ప్రొఫెసర్ ఫ్రీ ఫీలింగ్‌లో పడి ప్రొఫెషన్ ఎథిక్స్ మీద లెక్చర్ దంచేస్తున్నాడు.

"క్లియర్‌గా వినబడుతోంది ప్రొఫెసర్ లెక్చర్ కంటె కొంచెం ఎక్కువ స్థాయిలో మన వాడి గుర్రు. లక్కీగా వాడి తల మాత్రం ఆయనకు కనబడడం లేదు. ముందుకు వంగి బల్లమీద తల పెట్టుకుని గుర్రు కొట్టేస్తున్నాడు.

" హు ఈజ్ గర్గ్లింగ్ ... లుక్ ఔట్ ... హి హేజ్ కంజెశ్చన్ ఇన్ ది లంగ్!

"చకచకా గాలరీ మెట్లెక్కి కాలరు వెనకాల పట్టుకుని అవధానిగాడిని కూర్చోపెట్టాడు. మతిపోయినట్టు చూశాడు వెధవాయ్. జేబులోని స్టెత్ తీసి ధరోగా ఆస్కల్టేట్ చేశాడు జి. ఎమ్. వెస్ట్ లంగ్‌లో పెద్ద కేవిటీ ఉందని, మూడు నెలలు ఆస్పత్రిలో ఉండాలని క్లాసునుంచి తిన్నగా వార్డుకు పంపించేశాడు.

"ఐ పిటీ ది యంగ్ ఫెలో!' అంటూ సింక్‌లో చేతులు కడుక్కుంటూ, మళ్ళీ ప్రారంభించాడు లెక్చర్. 'ఆ కండిషన్‌లో ఎంతెంతరిని ఇన్‌ఫెక్ట్ చేసేవాడో?'

"ప్రొఫెషనల్ ఎథిక్స్‌లోంచి ప్రీచింగ్ పెర్సనల్ హేబిట్స్‌లోకి వెళ్ళింది. ముందు బెంచీమీద నోట్‌బుక్‌లో చకచకా రాసేసుకుంటున్నాడు సాంబుగాడు, మధ్య మధ్య ప్రొఫెసర్ వైపు తల ఎత్తి చూస్తూ. అతి శ్రద్ధగా వింటున్నాడనుకున్నాను. ఓ అయిదు నిమిషాలు చూశాక డేగలాగా వచ్చి నోటుబుక్కు అందుకున్నాడు జి. ఎమ్.

"కొన్ని వాక్యాలు చదివాడు బయటికి, పుస్తకంలోని మనవాడు రాస్తున్న కాగితంలోంచి. 'నువ్వు చెప్పిన మాట నేను నమ్మలేదుస్మీ, ఆ మాత్రం జాగ్రత్త తీసుకోవా అనుకున్నాను. అధైర్య పడకు. నాన్నగారికి వెంటనే రాసేస్తాను. పరీక్షల ముందైతేనేం?'

"కాగితం పుస్తకంలో పెట్టి మడిచి ఇచ్చేశాడు. సాంబుగాడు మాత్రం ఉత్తరం ఎవరికి రాస్తున్నాడో తెలుసుకోవాలనిపించింది. ముందు బెంచీలో కూర్చున్న అమ్మాయిల ముఖాల్లో పద్మ ముఖం మాత్రం ఎర్రబడిందని ఆ తరవాత చెప్పింది మీనాక్షి. కాని, ఆ ఉత్తరం సాంబుగాడు రాస్తున్నది నర్స్ మార్గరెట్ కని మరి కొన్నాళ్ళకు కాని తెలియలేదు. ప్రొఫెసర్ ఆ రాస్కెల్ పరువు తీసేస్తాడనుకున్నాం. పుస్తకం మడుస్తూ మళ్ళీ ప్రొఫెషనల్ ఎథిక్స్‌లోకి వెళ్ళాడు. హి హేజ్ ఎ హార్ట్ ఆఫ్ గోల్డ్!"

విస్సు ముఖంలోకి చూశాడు కరుణ. రాగానే అతని ముఖంలో కనబడ్డ కారుమబ్బులు కనుమరుగై పోయాయి.

* * *

"వెల్‌కమ్, యంగ్‌మెన్!" బొంగురు పోతున్న గొంతుతో ఆహ్వానించారు మిత్రులిద్దరినీ, ఎమెరిటస్ ప్రొఫెసర్ సూర్యనారాయణగారు.

పులిలా ఉండే ప్రొఫెసర్ పుల్లిలా అయిపోయినా, గొంతులోని హుందాతనం మాత్రం చెక్కు చెదరలేదు. వయసుతో బాటు పండిన వ్యక్తిత్వం ఆయనలో పువ్వుమీది తావిలా గుబాళిస్తూంది



"గుడ్ మార్నింగ్, సర్!" చేతులు జోడించారు మిత్రులు.

కరుణ వచ్చిన పని చెప్పాడు జి. ఎమ్.కి.

చేత్తోనే సైగ చేసి ఓ గదిలోకి తీసుకెళ్ళాడు ప్రొఫెసర్ ఇద్దరినీ.

"బి. పి. కట్టు." నర్సుని ఆజ్ఞాపించి పట్టు ఆజ్ఞాపించాడు కరుణని.

ఎయిర్ పంప్ చేసి, స్టైర్ వెయిన్ మీద పెట్టి మెర్క్యురీకాలం వేపు చూశాడు.

"పెద్ద విశేషం లేదబ్బాయ్. ఈ రోజుల్లో, అందులోనూ నీ అంత కష్టపడి ప్రాక్టీస్ చేస్తున్న వి. పి. కి ఇది నార్మలే!"

"ఇంటి దగ్గర చూసుకున్నాను ..."

"ఆల్‌రైట్, లై డౌన్. . . బనియనుకూడా. . . నో మై డియర్ ఫెలో, నో మూర్మర్స్ ఎటాల్. . . నథింగ్ పెక్యూలియర్. . . ఐ యష్యూర్ యూ! కరుణాకర్‌రావ్! నువ్వు చూడు. (నుర్లో స్టెత్ అందించాడు.) హియర్, హియర్, హియర్. . ఐ థింక్ ఇట్ ఈజ్ ఓ కే . . . లుక్ మై డియర్ ఫెలో, ఎందు కలా భయపడిపోతున్నావ్. కార్డియక్ కాన్షస్ అయిపోతున్నావ్. ఇన్నాళ్ళ ప్రాక్టీసు చేస్తున్నావ్—బెంగ పెట్టుకుని ఏ పేషెం టైనా, ఎప్పుడైనా, ఏమైనా సాధించాడా?"

గొంతు పూడుకున్నట్టయింది. కాసేపు ఆగిపోయాడు జి. ఎమ్. స్టెతస్కోప్ మడిచి జేబులో పెట్టుకున్నారు.

గొంతు సవరించుకోవడానికి ప్రయత్నం చేసి మరీ వెలుగు రాసిన గొంతుతో మళ్ళీ ప్రారంభించారు:

"దయానిధి కేస్ హిస్టరీ మీకు చెప్పానా? ఆఁ అన్నట్టు లేదు. 1953లో జరిగిం దిది. అప్పటినుంచి ప్రతి బాచి వాళ్ళకూ చెబుతున్నాను ఈ కేసు విషయం. . . రిమూవ్ ఇట్ దేర్!"

ఎరాకుగా కరుణాకరం డాక్టరుగా రిచ్చిన స్టెతస్కోపు మెడలో వేసుకో బోతున్నాడు. గర్జన విన్న తరవాత జ్ఞాపకం వచ్చింది, మెడలో స్టెత్ వేసుకునే అలవాటం టే ఆయనకు ఏవగింపని.

"సారీ, సర్!"

"ఫర్‌గెట్ ఇట్."

మళ్ళీ ఊపిరి కోసం కొంచెంసేపు ఆగారు. కొద్దిగా ఆయాస పడుతున్నట్టని పించింది కరుణకి జి. ఎమ్. ను చూస్తుంటే.

"ఏం చెబుతున్నాను— దయానిధి . . . వెరీ ఇంటరెస్టింగ్. . . అతని పేరు మీరూ వినే ఉంటారు. ఏన్ ఆథారిటీ ఇన్ ఫిజిక్స్. నా దగ్గరి కొచ్చే నరికి అతని వయస్సు ఏభై అయిదు. మద్రాసు క్రిస్టియన్ హాస్పిటల్లో కార్డియాలజీ యూనిట్‌కు వెళ్ళాడట. ఇన్‌వెస్టిగేషన్స్ అన్నీ చేయించుకున్నాడట. కార్డియాలజిస్టు లందరూ చూశారట. మూడు నెల లిచ్చాడట రీఫ్. ఆ తరవాత నా పే రెవరో చెప్పారట, నా దగ్గరకు వచ్చాడు. ప్రాణం అంటే తీపి—ఐ కెన్ అండర్‌స్టాండ్. (ఆయాస పడుతున్నారు ప్రొఫెసర్‌గారు).

"ఆయాసంఎగుతూ వచ్చాడు నావ ఎగర్ వార్డులోకి డి. ఎమ్. ఒ. తీసు కొచ్చాడు నా దగ్గరకు. బి. పి. కట్ట మన్నాను. మెర్క్యురీ కాలమ్ చూసి అసిస్టెంట్లు గుడ్లు తేలేసేటట్టు కన పడ్డారు. నార్మల్‌గా ఆ లెవెల్‌కు బి. పి. పోతే హెమరేజ్ వచ్చి లేటుతుం దను కుంటాం. బి. పి. ఎంతుందో తెలుసా? 280/160.

"బి. పి. విస్మయ్యమన్నాను.

"డి. ఎమ్. ఒ. కుర్చీలో కూర్చుని సిగరెట్టు కాల్చుకుంటున్నాడు. ఆశగా చూస్తున్నాడు పూర్ ఫెలో, ఫిజిక్స్ ప్రొఫెసర్. డి. ఎమ్. ఒ. సిగరెట్ ఆఫర్ చేశాడు. కార్డియాలజిస్టు మద్రా సులో చెప్పాడట, రెండు రోజుల కోటి కాస్త తేలికగా కాల్చుకోమని. ఆ క్రిందటి దినమే ఒకటి కాల్చాడట. మరేం భయం లేదు, కాల్చుకోమన్నాను. ఆత్రంగా దమ్ములాగాడు. ఉపవాసం ఉన్న వాడట ఆవురావురుమని తింటే ఎలకవారి నట్టు ఉక్కిరిబిక్కిరయ్యాడు.

" 'టేకిట్ ఈజీ ... రంగారావ్! గెట్ మీ ది జర్నల్ ఆఫ్ కార్డియాలజీ వాల్యూమ్ ట్వెన్టీఫైవ్, నంబర్ సిక్స్టీన్!' కేకేశాను అసిస్టెంటుకి.

గబగబ జర్నల్ రిఫర్ చేసి ఇచ్చేశాను.

"చూడండి, దయానిధిగారూ, ఆబ్జెక్టివ్‌గా ఉండడం శాస్త్రజ్ఞులకు అత్యవ సరమని గర్వంగా చెప్పుకుంటాం. ఇన్‌వెస్టిగేషన్స్ చేయించారు. కొంత మట్టుకు ఇంటర్‌ప్రిటేషన్స్ మీకూ తెలిసే ఉంటాయి. కాని, ఓ విషయం— మా జీవన వేగాన్ని బట్టి చూస్తే మీ రింకా ఇలా తిరగగలగడం మీ అదృష్టం. ఇప్పుడే ఓ కేసు జ్ఞాపకం వచ్చి రిఫర్‌చేశా, చూస్తారా?' అని అడిగాను.

'ఎందుకండీ? చెప్పండి' అన్నాడు.

'దయానిధిగారూ! నిజం చెప్పా లంటే మీ హార్ట్ మజిల్ కాదు, ఉక్కు. లేకపోతే ఇంతగా పనిచెయ్య గలగడం ఆశ్చర్యం. రంగారావ్! టేక్ ది రీడింగ్స్. రికార్డ్ దెమ్ ... ఎ వండర్ ఫుల్ కేస్ ... మీ కేసు కార్డియాలజీ జర్నల్‌లో నే నిప్పుడు రిఫర్ చేసిన దానికంటె వండర్‌ఫుల్. అలా రంగా రావ్ గదిలోకి వెళ్ళి కేస్ హిస్టరీ పూర్తిగా చెప్పండి. మద్రాసు ఆస్పత్రిలో వాళ్ళు చేసిన ఇన్‌వెస్టిగేషన్స్ రిజల్ట్స్ కాగితాలు తెచ్చారు కదా? అవన్నీ ఇవ్వండి.

"మాత్రలు ఇస్తాను. పదిహేను రోజులు వాడండి. తరవాత — ముఖ్య విషయం — ఫర్‌గెట్ ఎవెరిథింగ్ ఎబౌట్ యువర్ హార్ట్ ... ఎనిమిది వారాలపాటు రోజుకి మూడు గ్లాసుల పళ్ళరసం, రెండు పూటలా కప్పు మజ్జిగ అన్నం తినండి, . . టు ఫెమిలి, ఎ చాక్ స్పేస్. మీ అడ్రెస్ ఎవరికి తెలియనివ్వ కండి. మీ భార్యనూ తీసుకెళ్ళండి మీతో — టేక్ కంప్లీట్ రెస్ట్. నాలుగు వారాల తరవాత నా దగ్గరకు మళ్ళీ రండి. మాత్రలు వేసుకోవడం మరిచిపోకండి.' లేబెలు తీసేసిన తెల్ల సీసాలో మాత్రలు వేసి ఇచ్చాను. కోటు జేబులో వేసుకొని వెళ్ళిపోయాడు.

"ప్రతి రోజూ ఆబిట్యుయరీ కాలం చూసే వాడిని. కాని, నే చెప్పిన ప్రకారం నాలుగు వారాల తరవాత ఓ చెక్కు పట్టుకుని వచ్చాడు, ఓ వెయ్యి రూపా యలకి. ఇదిగో ఆ చెక్కు. (టేబిల్ మీద గ్లాసు క్రింద చెక్కు చూపించాడు జి. ఎమ్.).

"అంతే. ఆ తరవాత నాకు తెలియదు ప్రొఫెసర్ దయానిధి ఏమయ్యాడో ... అమధ్య ప్లేన్ క్రేష్ అవలేదూ? మోహన్‌కుమారమంగళంతోబాటు ఈయనా ఆ విమానంతో కూలిపోయా డని తరవాత పత్రికలో చూశాను."

ముగించారు ప్రొఫెసర్‌గారు.

"మీ రిచ్చిన టేబ్లెట్స్ ...?" కరుణాకరం అడిగాడు ఆత్రతగా.

"అదే రహస్యం. యు కెన్ ఇన్‌ఫర్, ఐ ఓంట్ రివీల్ ది సీక్రెట్. ఇట్ విల్ డై విత్ మి."

గొంతులోంచి మాట రావడం కష్ట మవుతూంది ఆయనకి. కొంతసేపు పెనుగులాడి వెలుగు రాసిపోయినగొంతుతో పలవో ఇచ్చారు: "యంగ్ మాన్! ఫర్‌గెట్ ఆల్ ఎబౌట్ యువర్ హార్ట్. మూడు నెలల తరవాత మరో మనిషి వవుతావ్. ఎనదర్ థింగ్. మీ రిద్దరూ ఈ వేళ నాతో భోజనం చెయ్యాలి. మల్లిక వెయిట్ చేస్తూ ఉంటుంది. పదండి, లోపలకు."

పండు ముత్తైదువు మల్లికమ్మ గారు ఇద్దరినీ పోల్చారు, ఆహ్వానించారు. పిల్లల్ని గురించీ, వాళ్ళ చదువుల గురించీ ప్రశ్నలు వేస్తున్నారు— ఓ కంట ప్రొ





నీటి ఒడ్డున . . .

ఫోటో— పి. సుందరం ( మద్రాసు – 35 )

కే గారెం వసిపోయింటూనే. ఒట్టిపు వారిద్దరు దారిలోనే ప్రొఫెసర్‌గారు పెడువాడిచేశారు

"ఎంత పెద్దవాళ్ళయిపోయారూ! మొన్న మొన్నలా ఉంది. వర్సిటీలో ఉండేవారు కదూ? నాకు బాగా జ్ఞాపకం ఉంది మీ నాన్నగారు బాగున్నారా— సెరంటా నికి ఎప్పుడంటారు, తరుచూ కలుస్తూనే ఉంటాం. నీ కెంత మంది పిల్లలు, బాబూ? ఏ క్లాస్ చదువుతున్నావ్?" విశ్వనాథరావునుద్దేశించి అడిగారు.

"ఇద్దరూ మగపిల్లలే, అంకిల్"

"చూడండి, బాబూ, మీ ప్రొఫెసర్ గారు ఆరోగ్యంగానే ఉన్నారంటారా? నే చెబితే వినిపించుకోరు. అంతా నవ్వులాట క్రింద తీసేస్తారు. గొంతు పట్టేసి రెండు నెల లౌతోంది. . . ఆయాసం కూడా ... మీరైనా చొరవ చేసుకుని ."

మిత్రులు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. కరుణ ప్రారంభించాడు· "బాహోయ్, ఆయనకు మనం చెప్పడమా, ఏ చిన్న విషయంలో జాప్యం చేసినా మమ్మల్ని తిట్టేసేవారు, అలాంటిది ..." వాక్యం మధ్యలో ఆపేశాడు.

"సారీ, డియర్, ఆలస్యం అయింది, వడ్డించేయ్!"

అతిథు లిద్దరికీ వడ్డించి, ప్రొఫెసర్ గారికి మాత్రం గ్లాసుతో జావ అందించింది.

"ఏదో థ్రోట్ ట్రబుల్, కొన్నాళ్ళపాటు లిక్విడ్ డయట్ ... మీరు కానివ్వండి."

కరుణాకరరావుకి ఆయన నోరు విప్పి గొంతు పరీక్ష చెయ్యాలనిపించింది.

విశ్వనాథరావుకి ఆయన ఛెస్ట్ ఎగ్జామిన్ చెయ్యాలనిపించింది.

ఇద్దరికీ ధైర్యం చాలలేదు.

గబగబా భోజనాలు ముగించారు. ప్రొఫెసర్ గారి ఒంట్లో జబ్బేమైనా ఉందా, కేవలం సెనిలిటీ ఏనా అనే ఆలోచనతోనే ఇళ్ళకు వెళ్ళారు.

మూడవ రోజు కరుణాకరం వద్ద నుంచి విశ్వనాథరావుకి ఉత్తరం వచ్చింది.

"మై డియర్ విస్సూ,

విభ్రాంతికరమైన వార్త. ప్రొఫెసర్ సూర్యనారాయణగారు, ది గ్రేట్ మాన్ నిన్న సాయంకాలం దివంగతులయ్యారు. నేను కాన్సర్ సస్పెక్ట్ చేశాను— కాదు, ఎ ఫేటల్ స్ట్రోక్ ఆఫ్ ఏంజైనా. కొద్ది సెకండ్సలో మృత్యువు ఆయన గొంతు కాస్త బిగించివేసింది.

భార్య మల్లికమ్మగారి దుఃఖం మనం ఊహించలేం.

సంవత్సరంగా ఆమె పేరు చెడుతూనే ఉన్నదట. ఆయన దానిని పట్టించుకోలేదు. మరో విషయం— ఆయన చూసిన చివరి కేస్ నీదే—అది తెలుసుకుంటే.

ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. 'డోస్ట్ మిస్ థర్స్‌డే' అన్నారు నాతో. రాంచీలో ఉన్న అమ్మాయికీ, ఢిల్లీలో ఉన్న అబ్బాయికీ మొన్న శుక్రవారం నాటికి రమ్మని ఉత్తరాలు వ్రాశారట.

మల్లికమ్మగారి దగ్గర కూర్చుని, చుట్టూ పిల్లలతో చిరునవ్వులు కురిపిస్తూ కడ ఊపిరి తీసుకున్నారట.

అత్యద్భుతమైన విషయం—ఆయన తన చరమ ఘట్టాన్ని అంత ఖచ్చితంగా అంచనా వేయగలగడం.

ఓ విశిష్టమైన వ్యక్తిని కోల్పోయాం. మే హిస్ సోల్ రెస్ట్ ఇన్ పీస్.

—కరుణ." ★